ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన సర్కార్

- ఉమ్మడి కరీంనగర్ జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ

మాట్లాడుతున్న కరీంనగర్ ఉమ్మడి జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, పక్కన బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి లోక బాపురెడ్డి, తదితరులు

కథలాపూర్, జనవరి 19: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని ఉమ్మడి కరీంనగర్ జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ మండిపడ్డారు. కథలాపూర్ మండలం తాండ్రాల గ్రామంలో ఆదివారం ఆమె బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి లోక బాపురెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికలప్పుడు ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక జాప్యం చేయడం సరికాదన్నారు. హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేయిస్తున్నదని దుయ్యబట్టారు. రైతులు పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తే పసుపు బోర్డు ఏర్పాటైందన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి లోక బాపురెడ్డి మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత తీసుకొని ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని కోరారు. బీఆర్ఎస్‌కు ఉద్యమాలు కొత్త కాదని, ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య, నాయకులు బాల్క సంజీవ్, గండ్ర గంగారావు, విజయ, వంగ మహేందర్, తెడ్డు ప్రశాంత్, తిరుజానీ, బద్ధం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

- మెట్‌పల్లి సీనియర్ సివిల్ కోర్టు జడ్జి నాగేశ్వర్‌రావు

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్‌రావు

మెట్‌పల్లి, జనవరి 19: క్రీడలు శారీరక ధృఢత్వం, స్నేహాసంబంధాలు పెంపొందించడంతో పాటు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని మెట్‌పల్లి సీనియర్ సివిల్ కోర్టు జడ్జి నాగేశ్వర్‌రావు అన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని అంబేద్కర్ మినీ స్టేడియంలో ఆదివారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్‌రావు, జూనియర్ సివిల్ కోర్టు జడ్జి అరుణ్‌కుమార్ హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ, న్యాయమూర్తులు, న్యాయవాదులు క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసికంగా ఉత్సాహం పొందగలుతారని పేర్కొన్నారు. క్రీడా పోటీల్లో గెలుపోటములు సహజమని, ఓటమిని స్ఫూర్తిగా తీసుకుని గెలుపు కోసం సాధన చేయాలని సూచించారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జి, జూనియర్ సివిల్ జడ్జి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జట్లు పోటీల్లో పాల్గొన్నాయి. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జట్టు విన్నర్‌గా, సీనియర్ సివిల్ జడ్జి జట్టు రన్నర్‌గా నిలిచాయి. గణతంత్ర దినోత్సవం రోజున ఈ జట్లకు బహుమతులు ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, ఉపాధ్యక్షుడు రాంబాబు, సీనియర్ న్యాయవాదులు వెంకటనర్సయ్య, వెంకటస్వామి, ఆనంద్‌గౌడ్, విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ గంగాధర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

జగిత్యాల అభివృద్ధికి కృషి



కంటి శస్త్ర చికిత్స చేసిన వారితో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల, జనవరి 19: జగిత్యాల నియోజకవర్గంతో పాటు పట్టణాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని 33, 34, 45వ వార్డుల్లో పలు అభివృద్ధి పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. 34వ వార్డులో ప్రజ్ఞ మున్నూరు కాపు యువజన సంఘ నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జగిత్యాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ గిరినాగ భూషణం, కౌన్సిలర్లు పిట్ట ధర్మరాజు, బొడ్ల జగదీశ్, రజినీ, కూసరి అనిల్, కూతురు రాజేశ్, కూతురు పద్మ, లత, గుర్రం రాము, జుంబర్తి రాజ్ కుమార్, కోరే గంగమల్లు, గంగసాగర్, నాయకులు క్యాదసు నాగయ్య, దుమాల రాజ్‌కుమార్, వెంకన్న, ఆరుముల్ల పవన్, చిట్ల రవి, గంగం వేణు, కత్రోజు గిరి, సుమన్ రావు, ప్రభాత్, శరత్ రావు, రంగు మహేశ్, పుల్ల మల్లయ్య, పీ మహేష్, అహమ్మద్, పవన్ గౌడ్, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు సాయి రెడ్డి, శ్రీనివాస్, మహేశ్, గట్టు రాజు, ఏనుగుల రాజు, జంగిలి శశి, కోటేశ్వర రావు, దాసరి ప్రవీణ్, లవంగ శ్రీనివాస్, సుంకె మహేశ్, ఏఈ అనిల్ పాల్గొన్నారు.

ఉచిత కంటి శస్త్ర చికిత్సలు

జిల్లా కేంద్రంలోని పావని కంటి దవాఖాన, ఆపి, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ 12 మంది నిరుపేదలకు ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేసి, మందులు, కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అల్లే గంగాసాగర్, డాక్టర్ విజయ్, నాయకులు క్యాదాసు నాగయ్య, శ్రీనివాసరావు, ప్రభాత్‌సింగ్ ఠాగూర్, రాజమౌళి, రంగు మహేశ్, చందా శేఖర్, ఏనుగుల రాజు, ఏనుగంటి రవి, దవాఖాన సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసిన శ్రీనివాసులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు

తలసేమియా బాధితులకు రక్తదానం

జగిత్యాల, జనవరి 19: జిల్లా కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జగిత్యాల జిల్లా శ్రీనివాసుల సంఘం మొదటి వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపవైద్యాధికారి ఎన్ శ్రీనివాస్, జగిత్యాల వాట్సాప్ అడ్మిన్ రాజేశుని శ్రీనివాస్, డాక్టర్ రాచకొండ శ్రీనివాస్, ఊట్కూరి శ్రీనివాసరెడ్డి, టీఎస్ఎస్ చైర్మన్ డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాగా, ఈ కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి 300 మందికి పైగా శ్రీనివాసులు తరలివచ్చారు. అనంతరం తలసేమియా బాధిత చిన్నారుల కోసం 40 మంది శ్రీనివాసులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారందరికీ రెడ్ క్రాస్ సొసైటీ తరపున సర్టిఫికెట్లు ప్రదానం చేసి, అభినందించారు. ఈ కార్యక్రమంలో పిట్టల శ్రీనివాస్, పాక శ్రీనివాస్, పాత శ్రీనివాస్, గుండి శ్రీనివాస్ శర్మ, గాజుల శ్రీనివాస్, జిల్లాలోని శ్రీనివాసులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు

సారంగాపూర్, జనవరి 19: క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని మాజీ జడ్పీటీసీ భుక్యా సరళ పేర్కొన్నారు. రేచపల్లిలోని విజ్జియార్ పాఠశాల ఆధ్వర్యంలో గ్రామంలోని 5 నుంచి పదో తరగతి విద్యార్థులకు ఆదివారం క్రీడా పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ జడ్పీటీసీ హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విజేతలకు పలువురు నాయకులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు ఎండీ ఇబ్రహీం, మోత్కూరి ప్రసాద్ గూడ్, భుక్యా లావణ్య-గంగాధర్ రాథోడ్, రాచకొండ రాజేశం, నాయకులు బొడుగం తిరుపతి, ఆశాది రాజన్న, బాస మల్లయ్య, మోత్కూరి రమేశ్, కల్లూరి సంజీవ్, ఆశాది హరీశ్, బేర మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే గ్రామాల అభివృద్ధి

మల్లాపూర్, జనవరి 19: అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల సమష్టి కృషితోనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని ఎన్ఆర్ఐ గండ్ర విద్యాదర్‌రావు పేర్కొన్నారు. మండలంలోని సాతారం గ్రామానికి చెందిన విద్యాదర్‌రావు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం వీఎస్‌జీ ఫౌండేషన్ సహకారంతో రూ. 2 లక్షలతో టాయ్‌లెట్స్ నిర్మించారు. గతేడాది పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గండ్ర విద్యాదర్‌రావు మాట్లాడుతూ, విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యాదర్‌రావును గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు శ్రీహరి, భూమేశ్వర్, మాజీ సర్పంచ్ సుమలత, కో-ఆర్డినేటర్ రాజేశ్, వీడీసీ చైర్మన్ శ్రీనివాస్, వైస్‌చైర్మన్ శేఖర్, కోశాధికారి జగన్, కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వేదికపై గురువులతో పూర్వ విద్యార్థులు

అ'పూర్వ' సమ్మేళనం

మెట్‌పల్లి రూరల్, జనవరి 19: మెట్‌పల్లి మండలం రాజేశ్వర్‌రావుపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో 2013-14 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. పూర్వ విద్యార్థులంతా ఒక చోట కలిసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి, శాలువాలతో సన్మానించారు. రోజంతా ఆనందంగా గడిపారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన బీఆర్ఎస్వీ నేత

ఎమ్మెల్సీ కవితకు ప్రసాదం అందజేస్తున్న నాని

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మెట్‌పల్లి పట్టణానికి చెందిన బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడిచెల్మెల నాని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీకి శబరిమల అయ్యప్పస్వామి ప్రసాదం అందజేశారు. -మెట్‌పల్లి, జనవరి 19

నాయబ్ తహసీల్దార్‌గా లాస్యశ్రీ

పెగడపల్లి, జనవరి 19: పెగడపల్లి మండల రెవెన్యూ శాఖ నాయబ్ తహసీల్దార్‌గా లాస్యశ్రీ నియమితులయ్యారు. ఇక్కడ పని చేస్తున్న డీటీ రాజశేఖర్ సారంగపూర్ మండలానికి బదిలీ కాగా, అక్కడే విధులు నిర్వహిస్తున్న డీటీ లాస్యశ్రీ పెగడపల్లి మండలానికి బదిలీపై వచ్చారు. ఆమె బాధ్యతలు స్వీకరించినట్లు తహసీల్దార్ రవీందర్ పేర్కొన్నారు.

మండలాధ్యక్షుడిగా నరహరి

మేడిపల్లి, జనవరి 19: ఆలిండియా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ సంఘం బీమారం మండలాధ్యక్షుడిగా గోవిందారం గ్రామానికి చెందిన పైటా నరహరిని నియమిస్తూ సంఘం రాష్ట్ర కార్యదర్శి రెండ్ల లచ్చయ్య ఆదివారం నియామక పత్రం అందజేశారు. అలాగే మండల ఉపాధ్యక్షుడిగా నర్సయ్యగౌడ్, జిల్లా కార్యదర్శిగా నీలి అంజయ్యను నియమించారు.

నేటి ప్రజావాణి రద్దు

జగిత్యాల, జనవరి 19: జగిత్యాల కలెక్టరేట్ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ బీ సత్యప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్‌కు రావొద్దని విజ్ఞప్తి చేశారు. ఈనెల 26న అమలు చేయనున్న 4 సంక్షేమ పథకాలకు అర్హుల ఎంపిక కోసం అధికారులు సర్వే చేస్తున్నందున ప్రజావాణి రద్దు చేసినట్లు వెల్లడించారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

కోరుట్ల రూరల్, జనవరి 19: పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల సోమవారం మధ్యాహ్నం కోరుట్ల పట్టణంతో పాటు మండలంలోని లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణ, మండల బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు తరలిరావాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

కోరుట్ల రూరల్, జనవరి 19: మండలంలోని మోహన్‌రావుపేట గ్రామ శివారులో శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ పట్టణంలోని పేంటర్స్ కాలనీకి చెందిన షేక్ రషీద్(25) ద్విచక్ర వాహనంపై కోరుట్ల పట్టణంలోని బీముని దుబ్బవాడలో బంధువుల ఇంటికి వచ్చాడు. అనంతరం జగిత్యాల పట్టణంలోని మిత్రుల వద్దకు వెళ్తున్న క్రమంలో మోహన్‌రావుపేట గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టడంతో షేక్ రషీద్ అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న ముగ్గురికి స్వల్పగాయాలయ్యాయి. షేక్ రషీద్ అన్న షేక్ మజీద్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సమతా సైనిక్‌దళ్ జిల్లా అధ్యక్షుడిగా శంకర్

జగిత్యాల టవర్ సర్కిల్, జనవరి 19: జిల్లా కేంద్రంలో ఆదివారం సమతా సైనిక దళ్ జగిత్యాల జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు లింగన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సమతా సైనిక్ దళ్ జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా కాయితి శంకర్, ప్రధాన కార్యదర్శిగా మెట్టు దాస్, ఉపాధ్యక్షులుగా కోరు శంకర్, చెట్పల్లి నరేందర్, మద్దెల ఆనంద్, సహాయ కార్యదర్శులుగా మ్యాదరి శ్రీహరి, పుప్పాల గంగారెడ్డి, కోశాధికారిగా తక్కల్ల దేవయ్య, కార్యవర్గ సభ్యులుగా జూపల్లి నరేందర్, భూపాల సంజీవ్, కారంగుల వసంతరావు ఎన్నికయ్యారు.

ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

రాయికల్, జనవరి 19: ఎల్ఆర్ఎస్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాయికల్ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ కోరారు. 2020 సంవత్సరంలో రూ.వెయ్యి ఫీజు చెల్లించిన వారి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, లింక్ డాక్యుమెంట్లను సమర్పించి, మిగతా ఫీజు చెల్లించి ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు.

వొడాఫోన్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్‌నకు ఉపాధ్యాయుడి ఎంపిక

కథలాపూర్, జనవరి 19: గంభీర్‌పూర్ జడ్పీ హైస్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయుడు నల్ల సంజీవ్‌రెడ్డి వొడాఫోన్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్‌నకు ఎంపికైనట్లు హెచ్ఎం సుధాకర్‌రెడ్డి ఆదివారం తెలిపారు. ఇంగ్లిష్ సబ్జెక్టులో నిరంతర వృత్తి నైపుణ్యాల అభివృద్ధి, వినూత్న బోధన పద్ధతులు, బోధనలో సాంకేతిక వినియోగం అంశాలను పరిగణనలోకి తీసుకొని అవార్డుకు ఎంపిక చేసినట్లు సంస్థ ప్రతినిధులు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఉపాధ్యాయుడికి రూ. 25 వేల స్కాలర్‌షిప్ సంస్థ ప్రతినిధులు అందిస్తారన్నారు. సంజీవ్‌రెడ్డిని హెచ్ఎంతో పాటు తోటి ఉపాధ్యాయులు అభినందించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

గంగారాం కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి

మేడిపల్లి, జనవరి 19: భీమారం మండలం రాజలింగంపేట గ్రామానికి చెందిన గుగ్గిళ్ల గంగారాం ఇటీవల మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ గాజోజి చారి, బీఆర్ఎస్ నాయకులు సురేందర్‌రావు, దయాకర్, రమేశ్, శ్రీనివాస్, జలేందర్‌గౌడ్, శ్యామ్ తదితరులున్నారు.

ఆర్థిక సాయం

గొల్లపెల్లి, జనవరి 19: మల్లన్నపేట గ్రామానికి చెందిన భీమ నర్సయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అయితే, బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు ఆవారి చందు ఆదివారం రూ.5వేల నగదు భీమయ్య కుటుంబసభ్యులకు అందజేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దాతలు ముందుకువచ్చి ఆర్థిక సాయం అందించాలని కోరారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

మెట్‌పల్లి రూరల్, జనవరి 19: మండలంలోని జగ్గసాగర్ గ్రామంలో కరీంనగర్‌కు చెందిన రెనే దవాఖాన ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. వైద్యులు సుమారు 300 మందికి వివిధ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు అజయ్‌కృష్ణ, నాయకులు పుల్ల జగన్‌గౌడ్, బోగ గంగాధర్, దవాఖాన మార్కెటింగ్ మేనేజర్ అభిలాష్‌రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్లు రామకృష్ణ, వెంకటేశ్ పాల్గొన్నారు.

సర్వే సిబ్బందికి హాజరు ధ్రువీకరణ పత్రం ఇవ్వాలి

జగిత్యాల, జనవరి 19: సమగ్ర కుటుంబ సర్వే చేసిన సిబ్బందికి హాజరు ధ్రువీకరణ పత్రం ఇచ్చేలా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయాలని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేశ్, ప్రధాన కార్యదర్శి సర్వ సతీశ్, కోశాధికారి గొల్లపల్లి మహేశ్ గౌడ్ ఆదివారం సంయుక్త ప్రకటనలో కోరారు. ఎన్యుమరేటర్లు సర్వే చేసి నెల రోజులు గడుస్తున్నా సిబ్బందికి హాజరు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకపోవడం సరికాదన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

జగిత్యాల, జనవరి 19: సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈనెల 25 నుంచి 28వ తేదీ వరకు జరిగే సీపీఎం రాష్ట్ర 4వ మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ మాట్లాడుతూ, సీపీఎం రాష్ట్ర మహాసభలకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి నాయక్, ఎంఏ దరి, మల్యాల సురేశ్, బచ్చల వినోద్, మహిపాల్ నాయక్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

జగిత్యాల రూరల్, జనవరి 19: జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామానికి చెందిన బొల్లి చిన్న గంగాధర్ అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆదివారం పరామర్శించారు. అలాగే, గ్రామానికి చెందిన ఆదరవేణి రాజు అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించి, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే, సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పాంపర్తి లింగన్న మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట సింగిల్ విండో చైర్మన్ గురునాథం మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ తోడేటి శేఖర్ గౌడ్, నాయకులు రాజేశం, కొలపాక లక్ష్మీరాజం, ప్రభాకర్, తోట లక్ష్మణ్, శైలేష్, రాజు, లక్ష్మీరాజు, రాజేందర్ తదితరులున్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

జగిత్యాల, జనవరి 19: గ్రామ పంచాయతీ కార్మికులు, సిబ్బంది పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని పంచాయతీ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పులి మల్లేశం ఆదివారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేతనాల కోసం టీజీఎస్‌బీపాస్ ద్వారా 139 కోట్ల 78 లక్షల 49 వేలు జమ చేస్తూ పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ జీవో జారీ చేసినట్లు పేర్కొన్నారు.

ఆదాయ పన్ను నుంచి మినహాయించాలి

జగిత్యాల, జనవరి 19: పెన్షనర్లను ఆదాయ పన్ను నుంచి మినహాయించాలని కోరుతూ ప్రధాన మంత్రితో పాటు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రికి ఆదివారం పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సభ్యులు పోస్టు కార్డులు పంపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు బొల్లం విజయ్, పీసీ హన్మంత రెడ్డి, గౌరిశెట్టి విశ్వనాథం, వెల్ముల ప్రకాశ్ రావు, దిండిగాల విఠల్, ఎండీ యాకూబ్, పూసాల అశోక్ రావు, కే సత్యనారాయణ, మహిళా కార్యదర్శి బొబ్బటి కరుణ, రాజేశ్వర్, ఎండీ ఎక్బాల్, పబ్బా శివానందం, రాజ్‌మోహన్, సైఫొద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

మల్లాపూర్, జనవరి 19: మల్లాపూర్‌లోని కనక సోమేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సంగపెల్లి సుధాకర్‌శర్మ కోరారు. ఆలయంలో ఆదివారం ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సుధాకర్‌శర్మ మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. అలాగే, ఆలయం చుట్టు, కొండ కింద పరిసర ప్రాంతంలో పురోహితులు బాల్యపల్లి సుధాకర్‌శర్మ-తారాదేవి దంపతుల ఆధ్వర్యంలో తెచ్చిన 108 ఏకబిల్వం మొక్కలను నాటడంతో పాటు శివ దీక్షాపరులకు అందజేశారు. ప్రతి ఒక్కరూ మొక్క నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు బల్యపల్లి ప్రభాకర్‌శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ సంగ గంగారాజం యాదవ్, కమిటీ సభ్యులు, శివ దీక్షాపరులు, తదితరులు పాల్గొన్నారు.

వీవీరావుపేటలో వాలీబాల్ టోర్నీ ప్రారంభం

మల్లాపూర్, జనవరి 19: మండలంలోని వీవీరావుపేట గ్రామంలో గ్రామానికి చెందిన నర్సింగం స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాయికల్, మల్లాపూర్ మండలాల స్థాయి వాలీబాల్ టోర్నీ ఆదివారం ప్రారంభించారు. రెండు మండలాల నుంచి సుమారు 20 జట్లు పోటీల్లో తలపడుతున్నాయి. ఈ కార్యక్రమంలో పోటీల నిర్వాహకులు, క్రీడాకారులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

నూతన నియామకం

అధ్యక్షుడిని సన్మానిస్తున్న సంఘం సభ్యులు

మెట్‌పల్లి, జనవరి 19: గోసంగి సామాజిక వర్గం మెట్‌పల్లి పట్టణ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు మామిడిపల్లి పరశురాంను సంఘం సభ్యులు శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కనకయ్య, రామస్వామి, మొగిలి, రాజయ్య, బాలరాజు, రామచంద్రం, హన్మంతు, సత్యనారాయణ, కిషన్, కొమురయ్య, రాజు, రాములు, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయం

కోరుట్ల రూరల్, జనవరి 19: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని శృంగేరి పీఠం ఆస్థాన పండితుడు బాచుపల్లి సంతోష్‌కుమార్‌శర్మ పేర్కొన్నారు. కోరుట్ల పట్టణంలోని పోతని భూమయ్య గార్డెన్‌లో లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ 320జీ రీజియన్ మీట్‌ను ఆదివారం చైర్మన్ పోతని ప్రవీణ్‌కుమార్-శ్రీలత దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సంతోష్‌కుమార్‌శర్మ మాట్లాడుతూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో యువత ముందుడాలని సూచించారు. అనంతరం ఆయనను లయన్స్‌క్లబ్ ప్రతినిధులు శాలువా, పూలమాలలతో సత్కరించారు. లయన్స్‌క్లబ్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

మారుతీనగర్, జనవరి 19: మెట్‌పల్లి పట్టణంలో శివ భక్త మార్కండేయ ఆలయ పునర్నిర్మాణానికి అరిసెల్ల రాజగంగారాం దంపతులు రూ.51,116 ఆదివారం పద్మశాలీ సంఘం పట్టణాధ్యక్షుడు ద్యావనపల్లి రాజారాంకు అందజేశారు. అలాగే, సంక్రాంతిని పురస్కరించుకొని మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం మండలాలకు చెందిన పద్మశాలీ సేవా సంఘం సభ్యులు పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో వనభోజనాల కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఆర్ఎంపీలు, పీఎంపీల సమస్యల పరిష్కారానికి క